# రామన్నకు ప్రేమతో...

**పండుగలా మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు**

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఘనంగా సంబురాలు
- 'గిఫ్ట్ ఎ స్మైల్'లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు
- మొక్కలు నాటి సెల్ఫీలు, రక్తదానాలు, పండ్లు, ఆహారం పంపిణీ



వరంగల్ ఓసిటీలో లైటింగ్‌తో కేటీఆర్ చిత్రం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కే తారక రామారావు పుట్టిన రోజు వేడుకలను ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఊరు, వాడ, పల్లె, పట్నం అంతటా పండుగలా జరుపుకొని అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్ కట్ చేసి సంబురాలు చేసుకోవడంతో పాటు పేదలకు అండగా నిలిచేందుకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కలు నాటి తమ ప్రియతమ నేత రామన్నకు కానుకగా ఇచ్చారు. యువకుల ఆధ్వర్యంలో చాలా చోట్ల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని 79వేల మంది ఉపాధి హామీ కూలీలకు రూ.2కోట్లు వెచ్చించి లంచ్‌బాక్సులు ఇచ్చే కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దేవరుప్పలలో శ్రీకారం చుట్టారు. మానుకోటలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ కేక్ కట్ చేసి, మొక్కలు నాటి, కురవి వీరభద్రస్వామి ఆలయంలో పూజలు చేశారు. అలాగే ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆయాచోట్ల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పేదలకు, దవాఖానల్లో రోగులకు, గర్భిణులకు పాలు, పండ్లు, ఆహారం పంపిణీ చేశారు. యువకులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. గ్రేటర్ వరంగల్‌లోని ప్రతి డివిజన్‌లోనూ వేడుకలు జోరుగా జరిగాయి. వరంగల్‌లో విన్నూతంగా బుట్టల్లో టమాటాలు పెట్టి మహిళలకు అందించి బీఆర్ఎస్ నేత అభిమానం చాటుకున్నారు. పెంబర్తిలో రైతులు, కూలీలు పొలాల్లో 'కేటీఆర్' అక్షరక్రమంలో వరినాట్లు వేసి అభిమాన నేతకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కాళేశ్వరంలో ఆలయ ధర్మకర్తలు కేటీఆర్ పేరున ప్రత్యేక అభిషేకాలు చేసి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాబోయే కాలంలో ముఖ్యమంత్రి కావాలని ఆ భగవంతున్ని కోరారు. వేయిస్తంభాల గుడిలో ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. 'గిఫ్ట్ ఎ స్మైల్'లో భాగంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు మహబూబాబాద్ జిల్లా దవాఖానకు రూ.2లక్షలతో అనస్తీషియా పరికరాన్ని అందజేశారు.

*- వరంగల్, జూలై 24*
*(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

- 79వేల మందికి లంచ్ బాక్స్‌ల పంపిణీకి మంత్రి ఎర్రబెల్లి శ్రీకారం
- మానుకోటలో మొక్కలు నాటి కేక్ చేసిన మంత్రి సత్యవతి
- అభిమాన నేతకు అంతటా నీరా'జనం'
- కాళేశ్వరం, వేయిస్తంభాల ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు
- వర్ధిల్లు వెయ్యేళ్లు అంటూ దీవెనలు


కాళేశ్వరం : ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ధర్మకర్తలు


జనగామలో స్లాట్ బుకింగ్ పత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి


భూపాలపల్లిలో రక్తదానం చేస్తున్న వారితో ఎమ్మెల్యే గండ్ర దంపతులు



వరంగల్‌లో బర్త్‌డే వేడుకల్లో శ్రేణులతో సెల్ఫీ దిగుతున్న ఎమ్మెల్యే నరేందర్


వరంగల్ 47వ డివిజన్‌లో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్, మేయర్ గుండు సుధారాణి


వరంగల్‌లోని సుందరయ్య పార్క్‌లో 'కేటీఆర్' అక్షరక్రమంలో పెట్టిన మొక్కలు



ములుగులో మొక్క నాటి సెల్ఫీ దిగుతున్న జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి, జడ్పీటీసీ భవాని


ఐనవోలు : మల్లన్న ఆలయం వద్ద కేక్ కట్ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు


దేవరుప్పలలో ఉపాధి హామీ కూలీకి లంచ్‌బ్యాగ్ అందజేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


నర్సంపేట : క్యాంప్ ఆఫీస్‌లో కేటీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


భూపాలపల్లి టీబీజీకేఎస్ కార్యాలయంలో మంత్రి కేటీఆర్ బర్త్‌డే సంబురాల్లో బడితల సమ్మయ్య, తదితరులు


కాటారం : విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి



హనుమకొండలో కేటీఆర్ ఫొటో కేక్



వరంగల్ 47వ డివిజన్‌లో మహిళలకు టమాటా బుట్టలను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజనాల శ్రీహరి


జనగామ రూరల్ : పెంబర్తిలో రైతులతో కలిసి పొలంలో బర్త్‌డే సంబురాల్లో బీఆర్ఎస్ మహిళా నేత రేఖ


మానుకోటలో విద్యార్థులతో కలిసి మొక్క నాటుతున్న మంత్రి సత్యవతి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జడ్పీ చైర్‌పర్సన్ బిందు


స్టేషన్‌ఘన్‌పూర్ : క్యాంపు కార్యాలయంలో కేటీఆర్ ఫ్లెక్సీకి పుష్పాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య